# బీఆర్ఎస్ అఖండ విజయం సాధించాలి

- సీఎం కేసీఆర్ వెంట మరోసారి నడిచే అవకాశం ఇవ్వాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి



తిరుమల శ్రీవారి సన్నిధిలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, అక్టోబర్ 16 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధించాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆకాంక్షించారు. సోమవారం తిరుమలతిరుపతి వేంకటేశ్వరస్వామిని మంత్రి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి గెలవాలని, ఆయన అడుగుజాడల్లో తాము పనిచేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలని స్వామిని వేడుకున్నానన్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫారం అందుకున్న తరువాత నేరుగా వెంకన్నను దర్శించుకునేందుకు వచ్చానన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా మారిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచామన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ అన్ని రంగాల్లోనూ నెంబర్‌వన్‌గా నిలుస్తుందన్నారు. మంత్రి వెంట తెలంగాణ పర్యాటక శాఖ ఎండీ మనోహర్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతయ్యయాదవ్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్ ఉన్నారు.

*తెలంగాణ భక్తులకు ప్రాధాన్యమివ్వాలి..*

వెంకన్న దర్శనానికి వచ్చే తెలంగాణ భక్తులకు టీటీడీ తగిన ప్రాధాన్యతనివ్వాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. స్వామి దర్శనం అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డితో భేటీ అయ్యారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వచ్చే భక్తులకు ప్రస్తుతం ఇస్తున్న వాటికి అదనంగా మరో 500 టికెట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకుగానూ టీటీడీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు.



**బీఆర్ఎస్ నుంచి పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సిట్టింగ్ శాసనసభ్యుడు మహేశ్‌రెడ్డికి సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ బీ ఫారం అందజేశారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న మహేశ్‌రెడ్డికి బీ ఫారం అందజేయడంతో నియోజకవర్గంలో కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.**

*- మహ్మదాబాద్, అక్టోబర్ 16*

# దొంగల భరతం పట్టాలి

- నీతి, నిజాయితీలకు పట్టం కట్టాలి
- కేసులతోనే కాలం వెళ్లదీసిన ప్రతిపక్షాలు
- పీఆర్ఎల్ఐతో రైతుల కాళ్లు కడుగుతా..
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 16 : నీతి, నిజాయితీలకు పట్టం కట్టి కాంగ్రెస్, బీజేపీ వంటి దొంగల భరతం పట్టాలని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. తనపై విశ్వాసం ఉంచి.. ప్రజలకు సేవ చేసేందుకు మరోమారు అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెపారు. దాదాపు ఐదేండ్ల కిందట తొడకొట్టి జిల్లా తెస్తానని చెప్పా.. ఆ హామీని నెరవేర్చడంతోపాటు నియోజకవర్గాన్ని రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పథంలో పయనించేలా చేశానన్నారు. తాను ఎవరితోనైనా అప్పనంగా కప్పు చాయ్ కూడా తాగలేదని.. అలాంటి తనపై రోడ్డు విస్తరణ విషయంలో బాధితులకు నష్ట పరిహారం చెల్లించినా ప్రతిపక్ష పార్టీల నాయకులు 92 కేసులు వేశారన్నారు. మంచి చేయడానికి రాని ప్రతిపక్ష నేతలు చెడు చేసేందుకు మాత్రం ముందు వరుసలో ఉంటాయన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో కూడా కేసులు వేసి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకోవాలని నానా తంటాలు పడ్డారన్నారు. అయినా పూర్తి చేసి వారి కుట్రలను పటాపంచెలు చేశామన్నారు. త్వరలోనే పీఆర్ఎల్ఐ ద్వారా సాగునీరు తెచ్చి రైతుల కాళ్లు కడుగుతానని, ఇదే తన చిరకాల కోరిక అని తెలిపారు. మూడు గంటల కరెంటు కావాలా.. 24 గంటల కరెంటు కావాలా అనేది రైతులు ఆలోచించుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేశానని.. మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, ప్రజల దీవెనలు సీఎం కేసీఆర్, తనపై ఉండాలన్నారు. వచ్చేనెల 6వ తేదీన సీఎం కేసీఆర్ పేటకు రానున్న సందర్భంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికపై అద్భుత ప్రకటన వెలువడుతుందన్నారు. కాగా, దాదాపు 130 కిలోమీటర్ల మేర నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు బైక్‌ర్యాలీలో పాల్గొన్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర సంపద పెంచుతాం..

- ప్రజలందరికీ పంచాలన్నదే సర్కారు ధ్యేయం
- విలేకరుల సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 16 : రాష్ట్రంలో సంపద పెంచి.. అన్ని వర్గాల ప్రజలందరికీ పంచాలన్నదే బీఆర్ఎస్ సర్కారు ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్లలోని చంద్రాగార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ 'ఆరు గ్యారెంటీ'లు గాలిలో కలిసాయన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మ్యానిఫెస్టోలో లేని వాటిని కూడా పేదల సంతోషం కోసం ఎన్నో రకాల స్కీంలను ప్రవేశపెట్టామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ఏనాడూ పూర్తి స్థాయిలో ఇంప్లిమెంట్ చేయలేదన్నారు. తమ పథకాలను కాపీ కొట్టారని మాట్లాడుతున్నారని, కానీ వారు బీఆర్ఎస్ పథకాలనే మార్చి ప్రకటించారన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం కల్పించాలని ముందుకు రావడంతో చాలా గొప్ప నిర్ణయమన్నారు. కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమాతో 93 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నదన్నారు. ఏ కారణంచేత మరణించినా రూ.5లక్షల బీమా అందజేయనున్నామన్నారు. అర్హులకు రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. పనిచేసే ప్రభుత్వానికి, నాయకులకు ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ముడా డైరెక్టర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మురళి, లక్ష్మయ్య, శ్రీకాంత్, దేవ, మఘియోద్దీన్ పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యం

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు నిద్రకరువు
- కేంద్రం సహకరించకున్నా పీఆర్ఎల్ఐ పూర్తి
- కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు..
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, అక్టోబర్ 16 : సబ్బండ వర్గాల సంక్షేమమే తమ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం దేవరకద్ర పట్టణంలో ఎమ్మెల్యే ఆల విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు నిద్ర కరువైందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రణాళిక రూపొందించారన్నారు. 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా'తో 93 లక్షల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని చెప్పారు. కేసీఆర్ ఆరోగ్య రక్ష ద్వారా రూ.15 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చన్నారు. రైతుబంధు కింద దశలవారీగా ఎకరాకు రూ.16 వేలు అందిస్తామన్నారు. సౌభాగ్యలక్ష్మి పేరిట నిరుపేద మహిళలకు ప్రతి నెలా రూ.3 వేలు గౌరవ భృతి చెల్లిస్తామన్నారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ, ఆసరా పింఛన్ పెంపుదల, అగ్రవర్ణ పేదల కోసం నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాల, 6,500 ఇండ్ల నిర్మాణం వంటి పథకాలు ఎంతో మేలు చేయనున్నాయన్నారు. తాను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించి రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. 33 చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. సీఎం కేసీఆర్ లాంటి విజన్ ఉన్న నాయకుడు ఉన్నందునే ఇదంతా సాధ్యమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా పీఆర్ఎల్ఐని పూర్తి చేశామన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన ప్రగతినివేదిక, మ్యానిఫెస్టోను త్వరలో విడుదల చేస్తామన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమిక్కులు చేసినా బీఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

*బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు..*

కౌకుంట్ల మండలంలోని పేరూర్ గ్రామానికి చెందిన ఓంకార్, గోపాల్, రామూర్తి, కృష్ణయ్య, శివకుమార్.. ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ అబద్ధాలేని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేని వారు ఇప్పుడు అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సుజాత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయ, ఎంపీటీసీ తిరుపతయ్య, పార్టీ మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, ఖదీర్‌పాషా, శ్రీకాంత్‌యాదవ్, కొండారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, రంగయ్యగౌడ్, సత్యంసాగర్, వెంకటేశ్, బాలరాజు, భాస్కర్‌రెడ్డి, శివానంద్, చల్మారెడ్డి, యుగేందర్‌రెడ్డి, రాధాకృష్ణ, సయ్యద్ జక్కి తదితరులున్నారు.

*కాంగ్రెస్ వస్తే రాష్ట్రం అధోగతే..*

కొత్తకోట, అక్టోబర్ 16 : కాంగ్రెస్ వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఎమ్మెల్యే ఆల తెలిపారు. సోమవారం పట్టణంలోని బీసీ హాస్టల్ వద్ద 10,11,12 వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.3వేల పింఛన్ పోయి రూ.200 పింఛన్ వస్తుందని, 3 గంటల విద్యుత్ వస్తుందన్నారు.

# బడుగుల సంక్షేమాభివృద్ధికి తోడ్పాటు

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్‌టౌన్, అక్టోబర్ 16 : బడుగుల జీవితాల్లో వెలుగులు నింపి సంక్షేమాభివృద్ధికి తోడ్పాటునందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో విడుదల చేశారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మాగనూర్ మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం అడవి సత్యారం గ్రామానికి చెందిన 30 మంది నాయకులు మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆగమైన తెలంగాణను.. సీఎం కేసీఆర్ అభివృద్ధి పథంలో పయనించేలా చేశారన్నారు. ఎందరో మేధావులను ఒక తాటిపైకి తెచ్చి, వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇచ్చారంటే కచ్చితంగా నెరవేరుస్తారన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు కొత్త, పాత అనే తేడాలేకుండా అందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

*శంకరలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు..*

ఊట్కూర్, అక్టోబర్ 16 : మండలంలోని కర్ణాటక సరిహద్దులో ఉన్న ఇడ్లూరు శంకరలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి పూలు, పండ్లు, నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. ఎమ్మెల్యే రాకను తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచులు సూర్యప్రకాశ్‌రెడ్డి, సరోజ, పాపమ్మ, నాయకులు అరవింద్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, విజయసింహారెడ్డి, సురేశ్, ఎల్లప్ప, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



శంకరలింగేశ్వర స్వామి ఆలయం వద్ద కార్యకర్తలతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి